రాళ్ళబండి విశ్వనాధశర్మ మాలా. (9)

శ్రీ

ముహూర్తము

ఒక ముహుర్త కాలము 48 నిముషములు లేక 2 ఘడియలకు సమానము. సూర్యోదయము నుండి సూర్యాస్తమయ సమయము వరకు 15 ముహుర్తాలుగను, సూర్యాస్తమయము నుండి తిరిగి సూర్యోదయము దాకా 15 ముహూర్తాలు గను విభజించారు. సూర్యోదయము నుండి 8 వ ముహూర్తము 'అభిజిన్ (త్) ముహుర్తము'. ఈ ముహుర్తము చాలా మంచిది.

పగలుః		రాత్రిః	
ముహుర్తము పేరు	నక్షత్రము	ముహుర్తము	నక్షత్రము
1. శివ	ఆరుద్ర	శివ	ఆరుద్ర
2. సర్ప	ఆశ్లేష	అజాపద	పూర్వాభాద్ర
3. మిత్ర	అనురాధ	అహిర్బుధ్న్య	ఉత్తరాభాద్ర
4. పితృ	మఖ	పూష	రేవతి
5. వసు	ధనిష్ట	అశ్వినికుమార	అశ్విని
6. జల	పూర్వాషాడ	యమ	భరణి
7. విశ్వేదేవ	ఉత్తరాషాడ	అగ్ని	కృత్తిక
8. బ్రహ్మ	అభిజిత్	బ్రహ్మ	రోహిణి
9. బ్రహ్మ	రోహిణి	చంద్ర	మృగశిర
10. ఇంద్ర	జ్యేష్ట	అదితి	పునర్వసు
11. ఇంద్రాంజని	విశాఖ	బృహస్పతి	పుష్యమి
12. రాక్షస	మూల	విష్ణు	శ్రవణ
13. వారుణ	శతభిషం	సూర్య	హస్త
14. ఆర్యము	ఉత్తర	విశ్వకర్మ	చిత్త
15. భగ	పుబ్బ	పవన	స్వాతి

బ్రాహ్మీ ముహూర్తం - సూర్యోదయానికి ముందు వుండే ముహూర్తం

సంవత్సరము- ః ఉత్తరాయణము కొన్ని క్రతువులకు మంచిది. ఉదా. ఉపనయనము
దక్షిణాయనము ఉపాసన, దైవారాధనకు మంచిది

పక్షాలు ః 1. శుక్లపక్షముః పాడ్యమి నుండి పౌర్ణమి తిథి వరకు శుక్లపక్షం
2. కృష్ణపక్షముః పౌర్ణిమ తరువాత పాడ్యమి నుండి అమావాస్య వరకు

నెలలు : చాంద్రమానం ప్రకారము నెలలు 12. చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఆషాఢము, శ్రావణము, భాద్రపదము, ఆశ్వీయుజము, కార్తీకము, మార్గశిరము, పుష్యం, మాఘం మరియు ఫాల్గుణము అని 12 మాసములు.

పౌర్ణిమ తిథినాడు చంద్రుడు ఏ నక్షత్రములో ఉన్నాడో ఆ నక్షత్రము పేరుతో ఆ మాసం పిలువబడుతుంది.

ఉదాః పౌర్ణమి నాడు చంద్రుడు చిత్ర నక్షత్రములో ఉంటే ఆ నెల చైత్రమాసము.

శూన్యమాసాలు అధికమాసాలు మంచివి కావు.

తిథి : తిథులు 30. శుద్ధపాడ్యమి నుండి పౌర్ణిమ వరకు 15, మరల కృష్ణపాడ్యమి నుంది అమావాస్య వరకు 15 తిథులు. మొత్తం 30 తిథులు.

తిథి అనగాచంద్రుడు సూర్యుడి దగ్గర నుంచి జరిగే దూరం.

longitude of Moon - longitude of Sun/ 12 = quotient + 1

తిథులను 5 రకాలుగా విభజించారు.

నంద	1	6	11 (అన్నిటికి మంచివి కావు)
భద్ర	2	7	12
జయ	3	8	13
రిక్త	4	7	14 (మంచివి కావు)
పూర్ణ	5	10	15

సూర్యోదయానికి ఏ తిథి వుందో అది సంకల్ప తిథి

క్షయ తిథిః ఏ సూర్యోదయానికి లేని తిథి ని క్షయ తిథి అంటారు.

ఉదాః ఒక రోజు సూర్యోదయానికి ఉన్న తిథి దశమి. తర్వాతి రోజు సూర్యోదయానికి వున్న తిథి ద్వాదశి. ఏకాదశిని క్షయతిథి అంటాము.

వృద్ధి తిథిః రెండు సూర్యోదయాలకు వున్న తిథిని వృద్ధి తిథి అంటారు.

తిథి గండాంతాలుః

పూర్ణ తిథుల యొక్క చివరి 24 నిముషాలు, నంద తిథులయొక్క మొదటి 24 నిముషాలు తిథి గండాంతాలు.

పంచ పర్వతిథులుః

బహుళ అష్టమి, బహుళ చతుర్దశి, అమావాస్య, పౌర్ణమి, రవి సంక్రమణ దినము - శుభకార్యాలు వదలి వేయాలి.

పక్షరంధ్రతిథులుః

చవితి తిథిలో మొదటి 8 ఘడియలు
షష్టి తిథిలో మొదటి 7 ఘడియలు
అష్టమి తిథిలో మొదటి 14 ఘడియలు
నవమి తిథిలో మొదటి 25 ఘడియలు
ద్వాదశి తిథిలో మొదటి 10 ఘడియలు
చతుర్దశి తిథిలో మొదటి 5 ఘడియలు

వారముః ఆదివారము, సోమవారము, మంగళవారము, బుధవారము, గురువారము, శుక్రవారము, శనివారము అని వారములు 7. సూర్యోదయానికి ఏహోర నడుస్తుందో ఆ రోజుకు ఆ పేరు వస్తుంది.

ఉదాః సూర్యోదయానికి చంద్రహోర నడుస్తుంటే ఆ దినము సోమవారము.

ఆది, మంగళ, శని వారాలు మంచివి కావు.

నక్షత్రములుః

నక్షత్రములు 27.

1)అశ్వని	10)మఖ	19)మూల
2)భరణి	11)పూర్వఫల్గుణి	20)పూర్వాషాఢ
3)కృత్తిక	12)ఉత్తర	21)ఉత్తరాషాఢ
4)రోహిణి	13)హస్త	22)శ్రవణం
5)మృగశిర	14)చిత్ర	23)ధనిష్ఠ
6)ఆరుద్ర	15)స్వాతి	24)శతభిషం
7)పునర్వసు	16)విశాఖ	25)పూర్వాభాద్ర
8)పుష్యమి	17)అనూరాధ	26)ఉత్తరాభాద్ర
9)ఆశ్లేష	18)జ్యేష్ఠ	27)రేవతి

ఉత్తరాషాఢ చివరి పాదం, శ్రవణం లోని 1/15 వ భాగమును కలిపి అభిజిత్ నక్షత్రం అంటారు.

ధ్రువ నక్షత్రాలుః ఉత్తరా త్రయం, రోహిణి స్థిరనక్ష త్రాలు

వివాహం, ఉపనయనములు, గృహప్రవేశములు మొ॥నవి.

చరనక్షత్రములుః స్వాతి, పునర్వసు, శ్రవణం, ధనిష్ఠ, శతబిషం

ప్రయాణాలు, వాహనాలు నడపటానికి, ఏదైనా వ్యాపారంలో మార్పులు,అభివృద్ధికి, గృహారంభం మొ ॥నవి.

ఉగ్ర నక్షత్రములుః పూర్వత్రయం, భరణి, మఖ

ఆయుధములు కొనటానికి, ఉపయోగించటానికి, నిప్పుతో సంబంధమున్న పనులు చేయుటకు, poisions, medicines తయారుచేయుటకు మొ ॥ నవి.

మిశ్ర నక్షత్రములుః విశాఖ, కృత్తిక బాణాసంచా తయారుచేయుటకు

క్షిప్ర / లఘు నక్షత్రములుః హస్త, అశ్విని, పుష్యమి, అభిజిత్

విద్యారంభమునకు, అమ్మకాలు మొదలు పెట్టటానికి, అభరణాలు ధరించడానికి

మృదు నక్షత్రములుః మృగశిర, రేవతి, చిత్ర, అనూరాధ

సంగీతము, కచేరీలు ఇవ్వడానికి, స్నేహం చేసుకోవడానికి, కొత్తబట్టలు కొనడానికి

తీక్షణ నక్షత్రములుః మూల, జ్యేష్ఠ, ఆరుద్ర, ఆశ్లేష

చేతబడులు, తాంత్రిక విద్యలు లొగదీసుకొనుటకు.

ఊర్ధ్వముఖ నక్షత్రములుః ఆరుద్ర,పుష్యమి,శ్రవణం, ధనిష్ఠ, శతబిషం, ఉత్తరాత్రయం, రోహిణి

వ్యవసాయం, చెట్లు నాటటానికి, multi storeyed buildings, దేవాలయములు నిర్మించటానికి

అధోముఖ నక్షత్రములుః మూల, ఆశ్లేష, విశాఖ, కృత్తిక, పూర్వాత్రయం

బావులు తవ్వించటం, చెరువులు తవ్వించటం, పునాదులు తీయటం, గనులు తవ్వటం

తిర్యక్ ముఖ నక్షత్రములుః మృగశిర, రేవతి, చిత్త, అనూరాధ, హస్త, స్వాతి, పునర్వసు, అశ్విని, జ్యేష్ఠ

పురోభివృద్ధి జరుగడానికి, రహదారులు నిర్మించటం, అభివృద్ధి సాధించుటకు.

0 0 0

పంచకరహితముః

తిథి, వార, నక్షత్ర, లగ్నాల సంఖ్యలను కలుపుకుని వచ్చిన సంఖ్యను 9 చే భాగించాలి. శేషము పంచకమును సూచించును.

ఆ శేషము 1, 2, 4, 6, 8, కారాదు.

1. మృత్యు 2. అగ్ని 4. రాజు 6. చోర 8. రోగ (వసుపంచకము)

మృత్యు పంచకము అన్నింటిలో వదలివేయాలి. అగ్నిపంచకము నిర్మాణములలో, రాజ పంచకము ఉద్యోగ విషయములందు, చోర పంచకము ప్రయాణములందు వదలివేయాలి.

యోగాలుః

యోగాలు 27.

1) విష్కంభం 2) ప్రీతి 3) ఆయుష్మాన్ 4)సౌభాగ్య 5) శోభన 6) అతిగండ 7) సుకర్మ 8) ధృతి 9) శూల 10) గండ 11) వృద్ధి 12) ధ్రువ 13) వ్యాఘాత 14) హర్షణ 15) వజ్ర 16) సిద్ధి 17) వ్యతీపాత 18) వరీయాన్ 19) పరిఘ 20) శివ 21) సిద్ధ 22) సాధ్య 23) శుభ 24) శుక్ల లేక శుక్ర 25) బ్రహ్మ 26) ఐంద్ర 27) వైధృతి

విషకుంభ, అతిగండ, శూల, గండ, వ్యాఘాత, వజ్ర, వ్యతీపాత పరిఘ, వైధృతి ఈ యోగాలు మంచివి కావు.

కరణముః - కరణములు11. చరకరణములు 7 మరియు స్థిర కరణములు 4.

కరణము తిథిలో సగభాగం.

చర		స్థిర
బవ	-	శకుని
బాలవ	-	చతుష్పాద
కౌలవ	-	నాగ
తైతుల	-	కింస్తుఘ్న
గరిజ	-	
వణిజ	-	

మేలుకోవడం (2023 తెలుగు) (23)

గృహప్రవేశ ముహుర్తం ఃం

నామనక్షత్రం ప్రకారం చూడాలి. శుభ తిథి వార నక్షత్ర యోగ కరణాలలో గృహప్రవేశం చేయాలి.

ముహూర్తం ఃం

అష్టమ శుద్ధి ఉండాలి. చతుర్థం బలంగా వుండాలి

లగ్నబలం ఉండాలి

కేంద్రాలలో శుభగ్రహాలు, ఉపచయాల్లో పాపగ్రహాలు ఉండాలి. కేంద్రంలో బుధుడు ఉంటే 5 వేల దోషాలు, శుక్రుడుంటే 10 వేల దోషాలు, గురుడు ఉంటే లక్ష దోషాలు పోగొడతాడు

ఏ భావానికి సంబంధించిన ముహుర్తం పెడుతున్నామో ఆ భావం బలంగా వుండాలి

లాభస్థానంలో రవి వుంటే మంచిది

ఇంటి పనులకు మూఢమి పనికి రాదు.

తూర్పు ముఖద్వారం కల ఇంటి గృహప్రవేశానికి రోహిణి, మృగశిర

దక్షిణ ముఖద్వారం కల ఇంటి గృహప్రవేశానికి ఉత్తర, చిత్త

పశ్చిమ ముఖద్వారం కల ఇంటి గృహప్రవేశానికి అనూరాధ, ఉత్తరాషాడ

ఉత్తర ముఖద్వారం కల ఇంటి గృహప్రవేశానికి ఉత్తరాభాద్ర, రేవతి

ప్రయాణం ఃం

యాత్రా నిషిద్ధ కాలం ఃం ఇల్లు దగ్ధమైనప్పుడు, జాతాశౌచం, మృతాశౌచం, శుభకార్యాల నడుమ, భార్య గర్భవతిగా వున్నప్పుడు, భార్యతో కలహించినప్పుడు, తాను పుట్టిన మాసానికి ఎనిమిదవ మాసంలోను (చాంద్రమానం) తల్లిదండ్రులు మరణించినపుడు (సం॥లోపు), తల్లిదండ్రుల శ్రాద్ధ దినానికి మరుసటి రోజు ప్రయాణాలు చేయరాదు.

త్రివిధ నవమిఃం

ప్రయాణ నవమిఃం ఇంటికి వచ్చిన తరువాత 9 వ రోజు తిరిగి ప్రయాణం చేయరాదు. దీన్ని ప్రయాణ నవమి అంటారు.

ప్రవేశ నవమిఃం ప్రయాణం ప్రారంభించిన రోజు నుండి 9 వ రోజు ఇంటికి రాకూడదు. దీనిని ప్రవేశ నవమి అంటారు.

ప్రత్యక్ష నవమిఃం నవమి తిథిని ప్రత్యక్ష నవమి అంటారు. దీనిలో ప్రయాణం చేయరాదు.

దుర్ముహుర్తాలుఃం

ఆదివారం-ఆర్యమం, సోమవారం - బ్రహ్మ, రక్ష; మంగళ వారం - అగ్ని, పితృ; బుధ అభిజిత్ ; గురు - జల, రక్ష ముహుర్తాలు; శుక్ర- బ్రహ్మ, పితృ; శని - శివ, సర్ప ముహుర్తాలు అశుభాలు, ఇవి వార దుర్ముహర్తాలు.

తారాబలం :

జన్మనక్షత్రమునుంచి నిత్యనక్షత్రము దాకా (రెంటితో కలిపి) లెక్కించిన సంఖ్యను 9చే భాగింపగా వచ్చిన శేషము తార. పునర్వసు నక్షత్రానికి తార చూపబడినది.

1.	జన్మతార	-	పునర్వసు	-	విశాఖ	-	పూర్వాభాద్ర
2.	సంపత్ తార	-	పుష్యమి	-	అనూరాధ	-	ఉత్తరాభాద్ర
3.	విపత్తార	-	ఆశ్లేష	-	జ్యేష్ఠ	-	రేవతి
4.	క్షేమతార	-	మఖ	-	మూల	-	అశ్వని
5.	ప్రత్యక్ తార	-	పుబ్బ	-	పూర్వాషాడ	-	భరణి
6.	సాధనతార	-	ఉత్తర	-	ఉత్తరాషాడ	-	కృత్తిక
7.	నైధనతార	-	హస్త	-	శ్రవణం	-	రోహిణి
8.	మిత్ర తార	-	చిత్త	-	ధనిష్ట	-	మృగశిర
9.	పరమమిత్రతార		స్వాతి	-	శతబిషం	-	ఆర్ద్ర

జన్మతార దేహపీడను కలుగచేస్తుంది. విపత్తార, ప్రత్యక్ తార కార్యనాశనము కలుగచేస్తాయి. నైధనం నాశనం కలుగచేస్తుంది.

మొదటి నవకంలో జన్మతారను వగలి వేయాలి. రెండవ నవకంలో (ఆనుజన్మ) విపత్తారను, మూడవ నవకంలో (త్రి జన్మ) ప్రత్యక్ తారను వదలి వేయాలి. నైధస తార ఏ నవకంలోను మంచిది కాదు.

అనివార్య పరిస్థితులలోచెడుతారలయందు పనులు చేయవలసి వచ్చిన ఈ క్రింది విధముగా దానాలు ఇవ్వాలి.

జన్మతార - తోటకూర,

విపత్తార - బెల్లం,

ప్రత్యక్ తార - లవణం,

నైధన తార - నువ్వులు, సువర్ణం.

విష్టి కరణాన్నిభద్ర కరణము అని కూడ అంటారు. శుద్ధ పాడ్యమి కింస్తుఘ్నతో మొదలవుతుంది.

క్షయమాసముః

రెండు అమావాస్యల నడుమ రెండు సూర్య సంక్రమణములు జరిగితే ఆ చంద్రమాసాన్ని క్షయమాసం అంటారు.

అధికమాసముః

రెండు అమావాస్యల మధ్యన సూర్య సంక్రమణం జరుగకపోతే ఆ చంద్రమాసాన్ని అధిక మాసము అంటారు. దీనినే 'మలమాసం' అని కూడ అంటారు.
క్షయ, అధిక మాసములలో శుభకార్యములు చేయరాదు.

మూఢమిః

రవితో గురుడుగానీ లేక శుక్రుడు అస్తంగత్వము చెందితే 'మూఢమి' ఏర్పడుతుంది. ఈ మౌఢ్యాలలో గృహారంభం, గృహప్రవేశాలు, బావులు, బోర్లు తవ్వడం, దశ మహాదానాలు, యజ్ఞ యాగాదులు, దేవతా విగ్రహ ప్రాణ ప్రతిష్టలు చేయరాదు. అన్నప్రాసన తర్వాత జరిగే ఏ కర్మకాండ చేయరాదు. అంతకు ముందు వెళ్ళనటువంటి పుణ్య క్షేత్రములను వెళ్ళకూడదు.

కత్తెరః (సుమారు 20 రోజులు) : భరణి -4 వ పాదం, కృత్తిక - 4 పాదాలు, రోహిణి - 1వ పాదము వీటిలో రవి సంచరించే సమయాన్ని 'కత్తెర' అంటారు. శిల, దారు (చెక్క) మృత్తిక లతో చేసే పనులు వదలివేయాలి.

సింహస్థ గురువుః

సింహంలో గురువు వుండగా శుభకార్యాలు చేయరాదు.

1. సింహరాశిలోని మొదటి ఐదు నక్షత్ర పాదాలలో గురుడు సంచరిస్తున్నపుడు చేయరాదు.
2. రవి ఉచ్ఛలో ఉన్నప్పుడు, గురుడు సింహంరాశిలో ఉండగా శుభకార్యాలు చేయవచ్చు.

(April 15th to May 15th)

ద్వి పుష్కర యోగం :

తిథి	వార	నక్షత్ర
భద్ర	ఆది	ద్విపాద నక్షత్రములు కుజ నక్షత్రములు
	మంగళ	మృగశిర, చిత్త, ధనిష్ఠ
	శని	

ఈ మూడు కలసిన కాలము ద్విపుష్కరయోగం.

త్రి పుష్కర యోగం :

భద్ర	ఆది	త్రిపాద నక్షత్రములు (గురుడు, రవి నక్షత్రములు)
	మంగళ	రవి - కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాడ
	శని	గురుడు - పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర

ఈ మూడు కలసిన కాలము త్రిపుష్కరయోగం.

ద్విపుష్కర లేక త్రిపుష్కర యోగాలలో పనులు ప్రారంభించిన రెండు లేక మూడు మారులు మరల మరల చేయవలసి వచ్చును.

శుభముహూర్త లగ్నం లక్షణాలుః

1. లగ్నబలం ఉండాలి
2. ఏ ముహూర్త లగ్నానికైనా అష్టమ శుద్ధి ఉండాలి
3. కేంద్రాలలో శుభ గ్రహాలు, 3,6,11 భావాలలో పాపగ్రహాలు ఉండాలి
4. కేంద్రంలో బుధుడు వుంటే 500 దోషాలని, శుక్రుడు వుంటే 5000 దోషాలని పోగొడతారు. గురుడు వుంటే లక్ష దోషాలు పోతాయి.
5. లాభాంలో రవి వుంటే మంచిది.
6. రాశి చక్రంలోను, నవాంశ లోను గ్రహం ఒకే రాశిలో ఉంటే వర్గోత్తమ. చరరాశులలో మెదటి నవాంశ, స్థిర రాశులలో 5 న నవాంశ ద్వి స్వభావ రాశులలో 9 వ నవాంశ వర్గోత్తమాంశ. వర్గోత్తమ లగ్నం బలాన్ని పొందుతుంది.
7. పుష్కరాంశః ప్రతి రాశిలో 9 నవాంశలుంటాయి. 9 నవాంశలలోను 2 నవాంశలు పుష్కరాంశలు. అగ్నితత్వరాశులలో 7,9 నవాంశలు, భూతత్వరాశులలో 3,5 నవాంశలు, వాయుతత్వరాశులలో 6,8 నవాంశలు, జలతత్వరాశులలో 1,3 నవాంశలు పుష్కర నవాంశలు.అగ్నితత్వరాశులలో 21 డిగ్రీలు, భూతత్వ రాశులలో 14 డిగ్రీలు, వాయుతత్వ రాశులలో 24 డిగ్రీలు, జలతత్వ రాశులలో 7 డిగ్రీలు పుష్కర భాగలు. పుష్కరాంశలో ఉన్న గ్రహానికి గాని, లగ్నానికి గాని పవిత్రత పెరుగుతుంది.

బ్రి.శ్రీ రాళ్ళబండి విశ్వనాధ శర్మ
మేలాల.

(16)

శ్రీ:

పంచాదశ కర్మలు Special

ప్రతి వ్యక్తికీ 15 సంస్కారాలుంటాయి.

1. గర్భాదానము 2. పుంసవము 3. సీమంతము (జననమునకు ముందు కర్మలు)

4. జాత కర్మ 5. నామకరణం 6. నిష్క్రమణం 7. అన్నప్రాసన
8. చూడాకరణ 9. కర్ణవేధ (బాల్య కర్మలు)
10. విద్యారంభం 11. ఉపనయనం 12. వేదారంభం
(విద్యకు సంబంధించిన కర్మలు)
13. కేశాంతం 14. సమావర్తనం 15. వివాహం

16వ సంస్కారం అంత్యేష్టి. ఇది కుమారునిచే చేయబడుతుంది.

1. గర్భాదానముః

చక్కటి సంతానము కొరకు తల్లి యొక్క గర్భాశయమును మంత్రపూర్వకముగా పవిత్రము చేసి సత్సంతానము కొరకు భర్యాభర్తల సంయోగాప్రక్రియ గర్భాదానము.

నక్షత్రములుః స్థిర, మృదు నక్షత్రములు మంచివి. ఉగ్ర నక్షత్రములు మంచివి కావు.

తిథులుః రిక్త తిథులు 6,8,11 అమావాస్య, పౌర్ణమి మంచివి కావు.

వారం ః బుధవారం, గురువారం, శుక్రవారం మంచివి.

లగ్నం ః లగ్నానికి పురుష గ్రహాల ప్రభావం వుండాలి. భార్య, భర్తలిద్దరికి తారాబలం కుదరాలి.

వ్యక్రి జన్మరాశి నుండి ముహూర్త రాశిలో చంద్రుడు 3, 6, 10, 11, 1, 7 స్థానాల్లో వుంటే చంద్రబలం.

2. పుంసవనముః

గర్భరక్షణ కొరకు చేసే ప్రక్రియ. గర్భం దాల్చిన 2, 3, వ నెలలో చేయాలి.

మొదటి నెల - శుక్రుడు రెండవ నెల - కుజుడు మూడవ నెల - గురుడు
4 వ నెల - రవి 5 వ నెల - చంద్రుడు 6 వ నెల - శని
7 వ నెల - బుధుడు 8 వ నెల - శుక్రుడు 9 వ నెల - చంద్రుడు
10 వ నెల - రవి అధిపతులు

తల్లికి ఏ నెల నడుస్తుందో ఆ నెలకు అధిపతి గోచారంలో బలంగా వుండాలి.

నక్షత్రములు : ఉత్తరాత్రయం, రోహిణి, మృగశిర, పుష్యమి, మూల, శ్రవణం, పునర్వసు, హస్త

తిథులుః 1, 2, 3, 5, 7, 10, 11, 13

వారాలుః ఆదివారం, మంగళవారం, గురువారం

లగ్నాలుః రాశిలగ్నం, నవాంశ లగ్నం, పురుష రాశులలో వుండాలి. (1,3,5,7,9,11)

గర్భవతిగా వున్న స్త్రీకి తారాబలం, చంద్రబలం సరిపోవాలి.

3. సీమంతముః

సుఖ ప్రసవమునకు సీమంతము చేస్తారు. ఆ రోజున విష్ణుపూజ చేయాలి. చెడు ప్రభావాలనుండి తల్లి గర్భాన్ని రక్షించడానికి, గర్భవతి మానసిక స్థితిని ఉల్లాసవంతముగా ఉంచటానికి సీమంతం చేస్తారు. 6 వ నెలలో గాని, 8 వ నెలలో గాని సీమంతం చేయ్యాలి.

ఆయువు కారకుడు శని, శుక్రుడు గోచార రీత్యా బలంగా వుండాలి.

సీమంతం చేసే రోజు గర్భస్థ శిశువు క్షేమం కోసం విష్ణు పూజ చేయాలి. ఈ పూజ శ్రవణం, రోహిణి, పుష్యమి నక్షత్రములలో చేయటం ఉత్తమం.

4. జాతకర్మః

పుట్టగానే, బొడ్డుతాడు విడదీసే లోసల (నాభిచ్ఛేదం) చేయవలసిన కర్మ. ఆ సమయంలో చేయకపోతే శుభముహూర్తం చూసి చేయాలి. తండ్రి సచేల స్నానం చేయలి. మేధా జననం కోసం వుంగరపు వేలుతో తేనే పెట్టాలి, గుప్తనామం శిశువు చెవిలో ఉచ్ఛరించాలి. జనన సమయంలో కుదరనిచో నామకరణం రోజుకాని, శుభ తిథి, వార నక్షత్రములలో చేయ్యాలి.

5. నామకరణం ः

జాతకర్మ చెయ్యకపోతే జాతకర్మ, నామకరణం 11 వ రోజున చేయలి. లేద 21వ రోజున చేయాలి. 11, 21 వ రోజుల్లో చేస్తే శుభ తిథి చూడనవసరం లేదు. ఈ రోజుల్లో చేయలేకపోతే బేసిమాసాల్లో చేయాలి.

వారం ः బుధ, గురు, శుక్ర, సోమ వారాలు

నక్షత్రములుః స్థిర, చర నక్షత్రములు మంచివి.

శిశువుకి తారాబలం, చంద్రబలం సరిపోవాలి.

1. కులదేవత నామం 2. మాసనామం 3. నక్షత్రనామం
4. వ్యవహారిక నామం 5. వంశనామం

నామకరణ సమయంలో పై 5రకాల నామములు పెట్టడం జరుగుతుంది.

6. నిష్క్రమణం :

శిశువు మెట్టమొదటగా బయటికి రావడం. 12 వ రోజు నుండి 4 వ నెలలోపు చేయాలి.
మంగళ వారం, శనివారం, రిక్తతిథులు, అమావాస్య మంచివి కావు.
ప్రయాణానికి చూడవలసిన శుభముహూర్తాలు అన్నీ ఇక్కడ చూడాలి.

7. అన్నప్రాసనః

మగశిశువుకు 6 వ మాసంలోను, ఆడ శిశువుకు 5 వ మాసంలోను చెయ్యాలి. ఈ లోపల చేయకపోతే మగశిశువుకు 10 మాసాలలో, ఆడ శిశువుకు బేసి మాసాల్లో చేయవచ్చు.
స్థిర, మృదు నక్షత్రములు, లఘు నక్షత్రములు మంచివి.
రిక్త తిథులు,నంద తిథులు, అష్టమి, అమావాస్య, ద్వాదశి మంచివి కావు.
ఆది, మంగళ, శని వారాలు కాక మిగతా వారాలు మంచివి.
లగ్నం : మేషం. వృశ్చికం, మీనం వదలి వేయాలి
జన్మరాశికి అష్టమ రాశి లగ్నం కాకూడదు.
దశమ స్థానంలో ఏ గ్రహం ఉండరాదు.
శిశువుకు తారాబలం, చంద్ర బలం చూడాలి.

8. చూడా కరణం : చౌలం, ముండనం :

పుట్టు వెంట్రుకలు తీయించటం, మెదటిసారిగా తల వెంట్రుకలను తీసివెయ్యడం
3 వ సం ll లో గని, 5 వ సం ll లోగాని, 7 వ సం ll లో లేదా ఉపనయన సమయంలో చేయాలి.

ప్రథమ సంతానానికి వృషభంలో గవి వుండగా చూడాకరణం చేయరాదు.
తల్లి గర్భంతో వున్నప్పుడు 5 వ మాసం తరువాత చేయరాదు.
నక్షత్రములుః చర, స్థిర, మృదు నక్షత్రములు
రిక్త, అమావాస్య, పౌర్ణమి లు వదలి వేయాలి.
ఆది, మంగళ, శనివారాలు చేయరాదు.
లగ్నం : జన్మరాశి కాని, దానికి 8 వ రాశి కాని ముహూర్త లగ్నం కారాదు.
శిశువుకు తారాబలం, చంద్రబలం సరిపోవాలి.

9. **కర్ణవేధః** 10, 12,16 వ రోజున కాని, లేక 6,7,8 వ రోజున కాని లేక బేసి సంవత్సరములలో కాని చేయాలి.

నక్షత్రములు : క్షిప్ర నక్షత్రాలు, శ్రవణం, ధనిష్ట, పునర్వసు, మృగశిర, రేవతి, చిత్త, అనురాధ మంచివి

వారం : అదివారం, మంగళ, శనివారాలు తప్ప మిగిలినవి మంచివి.

తిథులుః రిక్త తిథులు, అమవాస్య కాక మిగిలిన తిథులు

ఖర మాసంలో చేయరాదు. (రవి, ధనుస్సులో కాని, మీనంలో కాని ఉన్న నెలలు)

క్షయ మాసంలో చేయరాదు

హరిశయన కాలముః ఆషాడ శుద్ధ ఏకాదశి (శయన) నుంచి కార్తీక శుక్ల ఏకాదశి (ఉత్థాన)

జన్మమాసంలో, జన్మ తారలో చేయరాదు.

లగ్నం : గురు రాశులు కాని శుక్ర రాశులు కాని లగ్నాలు అవటం మంచిది. కేంద్రాల్లో శుభ గ్రహాలు వుండాలి.

మగ పిల్ల వానికి మొదట కుడి చెవి తర్వాత ఎడమ చెవి

ఆడ పిల్లకు మొదట ఎడమ చెవి తర్వాత కుడి చెవి

తారాబలం, చంద్ర బలం శిశువుకు సరిపోవాలి.

10. **అక్షరాభ్యాసం (విద్యారంభం)**

ఉత్తరాయణంలో, 5 వ సంవత్సరంలో చేయాలి

క్షిప్రనక్షత్రాలు, స్వాతి, పునర్వసు, శ్రవణం, రేవతి, చిత్ర, అనూరాధ, జ్యేష్టా నక్షత్రాలు మంచివి

సోమ, బుధ, గురు, శుక్ర వారాలు మంచివి

2, 3, 6, 9, 12 రాశులు లగ్నాలుగా వుండాలి

సప్తమం, దశమ స్థానాల్లో శుభ గ్రహాలుండాలి

అష్టమ శుద్ధి, తారాబలం, చంద్రబలం వుండాలి

11. **ఉపనయనం**

బ్రాహ్మణులకు గర్భాష్టమం, క్షత్రియులకు 11 వ సంవత్సరం, వైశ్యులకు 12 వ సంవత్సరంలో చెయ్యాలి

బ్రాహ్మణులకు 16, క్షత్రియులకు 22, వైశ్యులకు 24 సంవత్సరాల లోపల చేయాలి

ద్విజన్మ - రెండవసారి పుట్టిన వాడు ద్విజుడు
ఉత్తరాయణంలో మాత్రమే చేయాలి
జ్యేష్టకుమారుడి ఉపనయనం రవి వృషభంలో వుండగా చేయరాదు
మాఘాది పంచమాసాలు ఉత్తమం
బ్రాహ్మణులకు పునర్వసు నక్షత్రంలో చేయరాదు
స్థిర నక్షత్రాలు, క్షిప్ర నక్షత్రాలు, చర నక్షత్రాలు మంచివి
మృగశిర , ఆర్ద్ర, ఆశ్లేష, హస్త, చిత్త, స్వాతి, మూల, పూర్వాత్రయం ఋగ్వేదానికి మంచివి
రేవతి, హస్త, అనూరాధ, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, రోహిణి యజుర్వేదానికి మంచివి
అశ్విని, ధనిష్ట, పుష్యమి, హస్త, ఉత్తరాత్రయం, ఆర్ద్ర, శ్రవణం సామవేదానికి మంచివి
మృగశిర, రేవతి, హస్త, అశ్విని, పుష్యమి, అనురాధ, ధనిష్ట, పునర్వసు అధర్వణ వేదానికి మంచివి
2, 3, 5, 10, 11, 12 తిథులు మంచివి
మంగళ, శని వారాలు తప్ప మిగిలినవి మంచివి
సామవేదులకు మంగళ వారం కూడా మంచిదే
పగటి పూట మాత్రమే చేయాలి
లగ్న బలం వుండాలి. కేంద్ర, త్రికోణాలలో శుభ గ్రహాలు, 3, 6, 11 లో పాప గ్రహాలు వుండాలి.
ఆచార్య మరియు వటులకు తారాబలం, చంద్రబలం కుదరాలి
పంచమం బలంగా వుండాలి. గురు బలం, శుక్ర బలం వుండాలి
అమావాస్య, పౌర్ణమి, చతుర్దశి, పాడ్యమి లలో ముహూర్తం వుండరాదు
వేదాధ్యాయానికి గురుడు కారకుడు. శుక్రుడు శాస్త్ర కారకుడు.

12. వేదారంభం :

స్థిర నక్షత్రాలు, క్షిప్ర నక్షత్రాలు మంచివి
తిథులు, 2, 3, 5, 6, 10, 11, 12 మంచివి
ఆది, బుధ, గురు, శుక్రవారాలు మంచివి
లగ్నబలం వుండాలి
కేంద్రాల్లో శుభ గ్రహాలు, త్రిషడయాల్లో పాపగ్రహాలు
అష్టమ శుద్ధి వుండాలి
తారాబలం, చంద్ర బలం కుదరాలి

13. కేశాంతము (గోదాన సంస్కారము) ఃఃః

త్రిబలశుద్ధి వుండాలి

వరుడికి రవి, చంద్రులు బలంగా వుండాలి

వధువుకి గురు చంద్రులు బలంగా వుండాలి

వరుని జన్మరాశి నుండి రవి, 3, 6, 10, 11 స్థానాలలోను, చంద్రుడు 3, 6, 10, 11, 1, 7 స్థానాలలోను వుండాలి

వధువుకి జన్మరాశి నుండి ముహుర్త చక్రంలోని చంద్రుడు 3, 6, 10, 11, 1,7 స్థానాల్లోనూ, గురుడు 5, 7, 9, 2, 11 స్థానాల్లోనూ వుండాలి

అష్టమ శుద్ధి వుండాలి

పాపకర్తరీలో లగ్నం వుండరాదు

స్థిర నక్షత్రాలు, మృగశిర, రేవతి, అనూరాధ, మూల, స్వాతి, మఖ, హస్త, ఉత్తర త్రయం మంచివి

2, 3, 5, 7, 10, 11, 13 తిథులు మంచివి

బుధ, గురు, శుక్రవారాలు మంచివి. శని, ఆదివారాలు మధ్యమం. సోమవారం సపత్నీ ప్రదము

లగ్నాలుః వృషభం, మిధునం, కర్కాటకం, కన్య, తుల, ధనస్సు, మీనం, చంద్ర, బుధ, గురు, శుక్ర గ్రహలగ్నాలు మంచివి

వధూవరులిద్దరికి తారాబలం, చంద్రబలం కుదరాలి

అష్టమ శుద్ధి, పంచక రహితం అవ్వాలి.

1. సగోత్రికులకు వివాహం చేయరాదు
2. అక్కాచెళ్ళెళ్ళను, అన్నదమ్ముల కిచ్చి చేయరాదు
3. ఏక గర్భ జనితులకు, ఒకే ముహుర్తంలో వివాహం చేయరాదు. కవలల విషయంలో చేయవచ్చు
4. త్రి జ్యేష్ట పనికి రాదు
5. కుమారుని వివాహం అయిన 6 నెలల దాకా కుమార్తె వివాహం చేయరాదు. మధ్యలో సంవత్సరం మారితే చేయవచ్చు
6. కునూరుని వివాహం అయిన 6 నెలల దాకా లేక సంవత్సర మారేదాక చూడావరణం కాని, ఉపనయనం కాని చేయరాదు
7. వివాహం నిశ్చయమైన తర్వాత ఆ కుటుంబంలో ఎవరన్నా చనిపోతే నెల అయిన తర్వాత ఇంకొక ముహుర్తం చూసి వివాహం జరిపించాలి.

0 0 0 0